


# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

05 శనివారం సెప్టెంబర్ 2026 పేజీలు: 3


## ఎఫ్ సి కాలనీలో ఘనంగా బోనాల పండుగ

**నలగొండ-సెప్టెంబర్ 4 (సత్య నిష్ఠ )**



నల్లగొండ ఎఫ్ సి ఐ కాలనీలో బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బోనాలు ఎత్తుకుని అమ్మవారికి బోనాలు సమర్పించారు. ప్రత్యేక పూజలు, భక్తుల సందడి మధ్య పండుగ వాతావరణం నెలకొంది. కాలనీ ప్రజలు అందరు పెద్ద ఎత్తున అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. పొలాగని మల్లయ్య గౌడ్,నకరికంటే యాదయ్య గౌడ్,కారింగు శంకరయ్య గౌడ్, మల్లికంటి సంతోష్, కారింగు వెంకటేష్ గౌడ్, సంపత్ వెంకన్న, చెనగాని రాము గౌడ్, రాము నరేష్, నగేష్,సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్  సొమ్ముతో పరారైన  పెద్దమటపల్లి పంచాయతీ అగ్రికల్చర్ అసిస్టెంట్

- **జిల్లా కలెక్టర్ స్పందించి తక్షణమే బాధితులకి**
- **న్యాయం చేయాలి**
- **ఎంపీటీసీ పూనెం ప్రదీప్ కుమార్ డిమాండ్**
- **లేనిపక్షంలో బాధితులు అందరిని తీసుకొని వచ్చి ఐటిడిఏ ముందు ధర్నా చేపడతామని హెచ్చరించారు**



**విఆర్ పురం-సత్యనిష్ఠ**

పోలవరం జిల్లా  విఆర్పురం మండలం పెద్దమటపల్లి పంచాయతీలో అగ్రి కల్చర్ అసిస్టెంట్ గా పని చేస్తున్నటువంటి  సిబ్బంది తమ్మాయి పేట గ్రామానికి సంబంధించిన 19 మంది పెన్షన్ సొమ్మును ఒకటో తారీఖున వారితో బయోమెట్రిక్ ద్వారా తంబు వేపించి సొమ్ము ఇవ్వకుండా రెండు రోజుల తర్వాత ఇస్తాను చెప్పి వెళ్లిపోవడం జరిగింది పెన్షన్ బాధితులు నాలుగు రోజులుగా ఎదురుచూస్తున్నప్పటికీ ఇంకా పంపిణీ చేయకపోయేసరికి అనుమానం వచ్చి స్థానిక ఎంపీటీసీ  పూనెం ప్రదీప్ కుమార్ దృష్టికి తీసుకురాగా నేరుగా గ్రామాన్ని సందర్శించి పెన్షన్ రాని బాధితులతో మాట్లాడితే అసలు నిజం బయటికి వచ్చింది ఉన్నత స్థాయి అధికారులు తక్షణమే పెన్షన్ బాధితులకి తిరిగి పెన్షన్ సొమ్ముని ఇప్పించాలని వారు డిమాండ్ చేశారు ఈ పెన్షన్ సొమ్ము మొత్తం కూడా 94 వేల రూపాయలుగా తేలిందని అన్నారు ఇటువంటి సంఘటనలు మరొకసారి జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు ఇది ఒకటే కాకుండా చాలా మంది రైతుల దగ్గర సబ్సిడీ ఇంజన్లు ఇప్పిస్తానని ఒక్కొక్కరి వద్ద 10.వేల రూపాయలు తీసుకోవడం జరిగిందని వారికి కూడా తగి న్యాయం చేయాలనేసి ఆయన డిమాండ్ చేశారు ఇటువంటి సిబ్బందిని తక్షణమే సస్పెండ్ చేసి మరొక సారి జరగకుండా చర్యలు చేపట్టాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తుర్రం బాబురావు సిక్కాల పద్మారావు ముసురు భూపతి పండ సుబ్బారావు ముసుర్ రామారావు బాధితులు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

**ఇలాంటి ఉద్యోగస్తులను పూర్తిగా ఉద్యోగం నుంచి తొలగించాలి**

టిడిపి మండల కార్యదర్శి సోడే జోగారావు మాట్లాడుతూ అగ్రికల్చర్ అసిస్టెంట్ పై తగు చర్యలు తీసుకుని సామాజిక ఎన్టీఆర్ భరోస పెన్షన్లు రికవరీ చేసి లబ్ధిదారులకు న్యాయం జరిగేలా అధికారులు తక్షణమే చర్యలు చేపట్టి అగ్రి అగ్రికల్చర్ అసిస్టెంట్ పై తగు చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## బిసి మంత్రిని బర్తరఫ్ చేయడం దుర్మార్గమైన చర్య

- **ఇతర వర్గాలకో న్యాయం బీసీలకో న్యాయమా..?**
- **కొండ సురేఖ బర్తరఫ్ ను ఉపసంహరించుకోవాలి**
- **బడుగు బలహీన వర్గాల ఆగ్రహానికి గురికాక తప్పదు.**
- **బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్**



**నల్లగొండ-సెప్టెంబర్ 4( సత్యనిష్ట)**

బీసీ మహిళా మంత్రి కొండ సురేఖను భర్తరఫ్ చేయడం చాలా దుర్మార్గమైన చర్య అని బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకో లు దీపెందర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కట్టెకోలు దీపెందర్ మాట్లాడుతూ కొండా సురేఖ ను మంత్రి పదవి నుండీ అవమానకర ంగా మెడలుపట్టి గెంటెయ్యడమంటే కాంగ్రెస్ పార్టీ నుండి యావత్తు బీసీలను బహిష్కరణకు గురిచెయ్యడమే నన్నారు. రాష్ట్రంలో ఇతర వర్గాల నాయకులకు ఒక న్యాయం బీసీలకో న్యాయమా అని ప్రశ్నించారు. తన కూతురు ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా మాట్లాడితే తన కూతురు వివరణ తీసుకొని పార్టీ పరంగా క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి కానీ సురేఖను రాజ్యాంగబద్ధమైన మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయడమేంటనీ ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరాలోచన చేసుకొని బీసీ మంత్రిపై చేసిన బర్తరఫ్ను ఉపసంహరి ంచుకోవాలని డిమాండ్ చేశారు. బీసీల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న కాంగ్రెస్ అధిష్టానం కూడా బీసీలను గౌరవించే సాంప్రదాయాలను కొనసాగించాలని లేనిపక్షంలో భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ రాజకీయంగా భారీ మూల్యం చెల్లించు కోవాల్సి వస్తుందని దీపెందర్ హెచ్చరి ంచారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరిం చారు. ఈ సమావేశంలో నల్గొండ నియోజకవర్గ అధ్యక్షుడు బోళ్ల నాగరాజు, నల్గొండ పట్టణ కార్యదర్శి ముక్కామల శ్రీనివాస్, నాయకులు జక్కలి సాయిరాం, కొడదల శంకర్, విగ్నేష్, రాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రాక్ హిల్స్ కాలనీలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

- **హాజరైన కాలనీ పెద్దలు,మహిళలు, చిన్నారులు**
- **కాలనీ అధ్యక్షులు సోమనబోయిన నరసింహ యాదవ్**






**నల్లగొండ -సెప్టెంబర్ 4( సత్య నిష్ట):** నల్గొండ పట్టణంలోని రాక్ హిల్స్ కాలనీలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను శు క్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు సోమనబోయిన నరసింహ యాదవ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రాక్ హిల్స్ కాలనీలో కృష్ణాష్టమి వేడుకలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమ ంలో మహిళలు, పెద్దలు, చిన్నారులు , అందరూ ఉత్సాహంగా పాల్గొంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన కాలనీవాసులకు కృష్ణాష్టమి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి రేఖ నాగబాబు,పిల్లల శ్రీరాములు, చిక్కుళ్ళ అంజయ్య, పిట్టంపల్లి శ్రీను , ఈసం రాంబాబు, దూసరి సుదర్శన్ గౌడ్, విశ్వనాధుల రమేష్, శ్రవణ్ కుమార్, నరసింహ పాల్గొన్నారు.

## గోపికమ్మగా బోగరాజు శ్రేయన్వి

**బాపు బొమ్మ గా పలువురి అభినందన**



**నల్లగొండ-- సెప్టెంబర్ 4( సత్యానిష్ట ):** నల్గొండ పట్టణంలో పలు కాలనీలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకొండ రోడ్ లోని హిమగిరి కాలనీలో చిన్నారుల గోపిక ల వేషధారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బోగరాజు శ్రేయన్వి గోపిక వేషధారణ సంప్రదాయంగా తయారైన వైనం ఎంతోమందిని ఆకర్షించింది. ఈ సందర్భంగా చిన్నారి శ్రేయన్వి వేషధారణ ను పలువురు అభినందించి మాట్లాడుతూ మన సంప్రదాయాలను మన ఆచారాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.

(మొదటి పేజీ తరువాయి..)



## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



విఆర్ పురం-సత్య నిష్ఠ

పోలవరం జిల్లా విఆర్ పురం మండలం రేఖ పల్లి పంచాయతీ గొల్ల గూడెం గ్రామంలో శ్రీ కృష్ణాష్టమి పండుగ సందర్భంగా గొల్ల గూడెం నుంచి విఆర్ పురం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు శ్రీ కృష్ణ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మైదాన ఆవరణంలో ఉట్టిని ఏర్పాటు చేశారు కృష్ణుడు తదితర వేష ధారణలో కార్తీక్ సాహిత్య ధనలక్ష్మి సావిత్రి వర్షిణిలను అలంకరించారు కృష్ణుడు భక్తి గీతాలు ఆలపిస్తూ ఉట్టి కొట్టారు ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## ఆదివాసి విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న పాఠశాల సిబ్బంది

- **వారం రోజులు గడవకముందే గురుకుల పాఠశాలలో మరోసారి ఫుడ్ పాయిజన్.**
- **అర్ధరాత్రి ఇద్దరు విద్యార్థినులను భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలింపు..**
- **తల్లిదండ్రులకు అప్పగించి సిబ్బంది వెనుదిరిగారని ఆరోపణ**
- **గుట్టుచప్పుడు కాకుండా ఉన్నతాధికారులకు తెలియకుండా తల్లిదండ్రుల ఆధ్వర్యంలో పిల్లలకు వైద్యం.**

విఆర్ పురం-సత్యనిష్ఠ

పోలవరం జిల్లా కూనవరం మండల లోని కోతులగుట్ట బాలికల గురుకుల పాఠశాలలో వరుస ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. వారం రోజుల క్రితం ఇదే పాఠశాలలో ఓ విద్యార్థిని మృతి చెందిన ఘటన మరువకముందే మరో ఇద్దరు విద్యార్థినులు ఫుడ్ పాయిజన్‌కు గురైనట్లు ఆరోపణలు వెలువడ్డాయి.కోతులగుట్ట



బాలికల గురుకుల పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న సవలం దివ్య, ఆరో తరగతి విద్యార్థిని మడకం వైష్ణవి అస్వస్థత కు గురికావడంతో అర్ధరాత్రి సమయంలో అంబులెన్స్‌లో భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. అయితే ఆసుపత్రిలో విద్యార్థినులను వారి తల్లిదండ్రులకు అప్పగించి పాఠశాల సిబ్బంది చేతులు దులుపుకొని తిరిగి వచ్చారని పోలవరం జిల్లా గిరిజన సంఘం కార్యదర్శి పులి సంతోష్ కుమార్ ఆరోపించారు. విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిపై పాఠశాల సిబ్బంది ఆ తర్వాత పట్టించుకోకపోవడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు.ఈ విషయం పేయి ఉన్నతాధికారుల వివరణ కోరిన సమయంలో తమకు ఈ విషయం తెలియదని చెప్పి దాటవేస్తున్నారని ఆరోపించారు. వరుస ఘటనలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో పాఠశాల నిర్వహణపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయని సంతోష్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రానికి, ఐటీడీఏకు సమీపంలోనే ఉన్నప్పటికీ గిరిజన విద్యార్థినుల విషయంలో ఇలాంటి నిర్లక్ష్యం ఎందుకు జరుగుతోందని ప్రశ్నించారు.విద్యార్థినులు అస్వస్థతకు గురైన విషయం బయట ప్రపంచానికి, ఉన్నతాధికారులకు తెలియకుండా ఉంచాల్సిన అవసరం ఏమిటని ఆయన ప్రశ్నించారు. పాఠశాలలో వరుస ఘటనలపై తక్షణమే ఉన్నతస్థాయి అధికారులు విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో వెంటనే తనిఖీలు నిర్వహించి, ఆహారం నాణ్యత, వంటశాల నిర్వహణ, విద్యార్థినుల ఆరోగ్య భద్రత తదితర అంశాలను పరిశీలించాలని కోరారు. బాధ్యతలో నిర్లక్ష్యం తేలితే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకోవా లని, అవసరమైతే సిబ్బందిని మార్చి కొత్త సిబ్బందిని నియమించాలని పులి సంతోష్ కుమార్ డిమాండ్ చేశారు.గిరిజన విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడితే చూస్తూ ఊరుకోబోమని ఆయన హెచ్చరించారు.

## ర్యాంకులతో సంబంధం లేకుండా బీసీ విద్యార్థులందరికీ ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వాలి

- **పదివేల లోపు ర్యాంక్ నిబంధనను వెంటనే ఎత్తివేయాలి**
- **బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్**



హైదరాబాద్-సెప్టెంబర్ 4( సత్య నిష్ఠ ) ర్యాంకులతో సంబంధం లేకుండా బీసీ విద్యార్థులందరికీ పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ అందించాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బీసీ విద్యార్థులకు మాత్రమే పదివేల ర్యాంక్ లోపు ఉండాలనే నిబంధన విధించడం వివక్షతో కూడుకున్నదని,ఇతర వర్గాల విద్యార్థులకు లేని నిబంధనను కేవలం బీసీ విద్యార్థులపై విధించడం సరికాదని ఆయన అన్నారు. ఈ నిబంధన కారణంగా మంచి ర్యాంకులు సాధించినప్పటికీ, ఆర్థికంగా వెనుకబడిన అనేకమంది బీసీ విద్యార్థులు పేరొందిన కళాశాలల్లో ఉన్నత విద్యను అభ్యసించే అవకాశాన్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ర్యాంకులతో సంబంధం లేకుండా అర్హులైన బీసీ విద్యార్థులందరికీ పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తించేలా ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోవాలని జాజుల లింగంగౌడ్ కోరారు.బీసీ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పదివేల ర్యాంక్ నిబంధనను వెంటనే రద్దు చేసి,ర్యాంకులతో సంబంధం లేకుండా పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

## యాదగిరిగుట్టలో రేపు,ఎల్లుండి సీఐటీయూ రాష్ట్ర కమిటి సమావేశాలు

- **సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం**

**యాదగిరిగుట్ట టౌన్- సెప్టెంబర్ 4( సత్య నిష్ఠ ):** సెప్టెంబర్ 05, 06 తేదీలలో యాదగిరిగుట్టలో జరిగే సిఐటియు రాష్ట్ర కమిటీ సమావేశాల ఏర్పాట్లను సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం స్థానిక నాయకులతో కలిసి శుక్రవారం పరిశీలి ంచారు. స్థానిక సిఐటియు యూనియన్ ల



ఆధ్వర్యంలో జరిగిన ఏర్పాట్లను పరిశీలిం చారు. ఈ సందర్భంగా కల్లూరి మల్లేశం మాట్లాడుతూ రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశాలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి ప్రతినిధులు హాజరవుతున్నారని తెలియజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ సమావేశాల్లో సమగ్రం గా చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొంది స్తామని వివరించా రు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ సిస శ్రీను, జిల్లా నాయకు లు కొల్లూరి ఆంజనేయులు, హమాలీ యూని యన్ అధ్యక్షులు చుక్కల వెంకటయ్య, నాయకులు నగేష్, మధు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో పేదలకు లబ్ధి

**నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత**

**నల్లగొండ-- సెప్టెంబర్ 4( సత్య నిష్ఠ )** తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో నిరుపేదలకు లబ్ధి జరుగుతుందని నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత అన్నారు. శుక్రవారం నాడు జిల్లా కేంద్రంలోని శివాజీ నగర్ నుండి క్లాక్ టవర్ వరకు 1000 రోజులో సాధించిన విజయాలపై వికాస యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ అగ్ర కుల పెద్దల అభ్యున్నతికై కృషి చేస్తున్నారని దళిత బహుజన ఆత్మీయ బంధువుగా మారారని కొనియాడారు. నిరుపేదలకు సన్న బియ్యం,5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు,2 లక్షల రుణమాఫీ, 200యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు RTC ఉచిత ప్రయాణం, వడ్డీలేని రుణాలు,ఇందిరమ్మ చీరలు లాంటి అద్భుతమైన పథకాలు దేశానికి ఆదర్శమైన సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి పేదల గుండెల్లో నిలిచారని అన్నారు. సాగునీరు త్రాగునీరు అందించటానికి పెండింగ్ ప్రాజెక్ట్ లను పూర్తి చేయడానికి కృషి చేస్తున్న రైతు బాంధవుడని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని నిలువు దోపిడీ చేసిన బిఆర్ఎస్ పార్టీ ని తెలంగాణ ప్రజలు నమ్మబోరని 2029లో మరోసారి సీఎంగా రేవంత్ రెడ్డి అవుతారని ఆయన పునరుద్ఘాటించారు. రోజుకు 18 గంటలు తెలంగాణ కోసం పనిచేస్తున్న రేవంత్ రెడ్డి దార్శనికుడని, ఫాంహౌస్‌లో పడుకున్న KCR, KTRలు ప్రజా పాలనను విమర్శించడం దుర్మార్గమని అన్నారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి రాష్ట్రాన్ని లూటీ చేసిన దోపిడి దొంగల ముఠా నేడు తెలంగా ణలో నిరసనలు తెలిపే నైతిక హక్కులేదన్నారు. 1000 మంది కార్యకర్తలతో వికాస యాత్ర నిర్వహించిన అనంతరం క్లాక్ టవర్ వద్ద కేక్ కట్ చేసి బాణాసంచ కాల్చి విజయోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు జిల్లపల్లి పరమేష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బోడ స్వామి,మహిళా



కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగని మాధవి, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ముంతాజ్ అలీ, ప్రధాన కార్యదర్శులు పోసిరెడ్డి సంతోష్ రెడ్డి, మేకల రాజేందర్ రెడ్డి,గోపిశెట్టి రాంబాబు, ఏర్ల రవీందర్ రెడ్డి,కుకుడాల బాలకృష్ణ,జిల్లా కార్యదర్శులు చర్లపల్లి గౌతమ్,దామనూరి అశోక్,కాసిరెడ్డి నరేష్,దేవరకొండ మున్సిపల్ చైర్మన్ పున్న వెంకటేశ్వర్లు,కొండమల్లెపల్లి సర్పంచ్ యుగంధర్‌రెడ్డి,చింతమల్ల వెంకటయ్య, కాటం వెంకన్న,మధుప్రసాద్,వవిల్ల దేవదాస్, పులెంల సందీప్,కుర్బాటి గణేష్, వేముల గోపీనాథ్,ఇందనూరి శ్రీను,కోరే శివ, బాలం మహేష్,గణపురం మహేష్,కత్తుల గణేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు,అనుబంధ సంఘా ఐ ఎన్ టి యు సి, ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 6న చలో కరీంనగర్

- **ఎఐటియుసి రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి**
- **ఏఐటియుసి జిల్లా కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డీ**




**నల్లగొండ-సెప్టెంబర్ 4 (సత్య నిష్ఠ)**

సెప్టెంబర్ 6 7 8 తేదీలలో కరీంనగర్ లో జరుగుతున్న ఏఐటియుసి తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలు జయప్రదం చేయాలని ఏఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు శుక్రవారం నల్లగొండ ఏఐటీయూసీ కార్యాలయంలో జరిగిన ఏఐటియుసి నల్గొండ పట్టణ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చేందు కు కార్పొరేట్ దిగ్గజాలకు చట్టబద్ధ శ్రమ దోపిడీకి రెడ్ కార్పెట్ పరుస్తూ కేంద్ర సర్కార్ రద్దుచేసిన 29 కార్మిక చట్టాలను వెంటనే పునరుద్ధరించాలని పల్లా దేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్దేశపూర్వకంగానే కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ సవరణల పేరుతో చట్టాలను తొలగిస్తూ వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లు తీసుకొచ్చారని అన్నారు. కార్మిక, రైతు, వ్యవసాయ కూలీల, ఉద్యోగ వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ కేంద్ర కార్మిక సంఘాల నేతృత్వంలో ఇప్పటికి 28 పర్యాయాలు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలు జరిగాయని అన్నారు. నాలుగు లేబర్ కోడ్స్ కార్మిక వర్గ సంక్షేమానికి మరణ శాసనాలుగా మారాయని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే కనీస వేతనం 26000 పెంచుతూ అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మిక హక్కుల సాధనకై సెప్టెంబర్ 6 7 8 తేదీలలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఎఐటియుసి నాలుగో మహాసభలు నిర్వహిస్తున్నామని ఆరవ తారీకు నాడు భారీ ర్యాలీ కార్మిక బహిరంగ సభ జరగనుందని కార్మికులు పెద్ద సంఖ్యల తరలి రావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలను పాలకులు వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అసంఘటితరంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ సిబ్బందిని పర్మనెంట్ చేయాలని, ఏజెన్సీల విధానాన్ని రద్దుచేసి కార్పొరేషన్ ద్వారా వేతనాలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశం లో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కే ఎస్ రెడ్డి, సహాయ కార్యదర్శి ఎండి జానీ, కోశాధికారి దొనకొండ వెంకన్న, డివిజన్ నాయకులు గుండె రవి, జి నరేందర్ వెంకన్న, నాగార్జున శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మాన్యం చెల్కలోని వక్ఫ్ భూముల పరిరక్షణకు చర్యలు వేగవంతం చేయాలి

- **వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీని కలిసిన అహ్మద్ కలీమ్**

**హైదరాబాద్- సెప్టెంబర్ 4 (సత్య నిష్ఠ ప్రతినిధి )**

నల్లగొండ పట్టణంలోని మాన్యం చెల్క (మన్యం చెల్క ) ప్రాంతంలో వక్ఫ్ భూములకు సంబంధించిన దీర్ఘకాలిక వివాదంపై మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, సామాజిక కార్యకర్త అహ్మద్ కలీమ్ తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీని నాంపల్లిలోని వక్ఫ్ బోర్డు కార్యాలయంలో కలిసి వివరించారు. మాన్యం చెల్క ప్రాంతంలోని వక్ఫ్ భూముల సమస్య, భూముల పరిరక్షణ కోసం గతంలో జరిగిన చర్యలు, ప్రస్తుతం కొనసాగుతున్న న్యాయపరమైన ప్రక్రియ తదితర అంశాలను అహ్మద్ కలీమ్ ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ సానుకూలంగా స్పందిస్తూ, వెంటనే తెలంగాణ హైకోర్టు సీనియర్ న్యాయవాది, తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు లీగల్ కౌన్సెల్ ఫర్హాన్ ఆజమ్ ఖాన్తో ఫోన్‌లో మాట్లాడారు. ఈ కేసు ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని న్యాయపరమైన ప్రక్రియను వేగవంతం చేయాలని, అవసరమైన చర్యలు తీసుకోవాలని ఛైర్మన్ న్యాయవాదిని ఆదేశించారు.

**కోర్టులో కొనసాగిన న్యాయపరమైన ప్రక్రియ**

ఈ వివాదానికి సంబంధించిన న్యాయపరమైన రికార్డుల్లో నల్లగొండ పట్టణంలోని సర్వే నంబర్ 35, విస్తీర్ణం ఎకరాలు 1-22 గుంటలు వక్ఫ్‌కు సంబంధించిన భూమిగా వివాదంలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారం తొలుత F2/231/2019గా రెవెన్యూ కోర్టు/ అదనపు కలెక్టర్ స్థాయిలో కొనసాగి, అనంతరం F2/Spl Tribunal/0253/2021గా నల్లగొండ స్పెషల్ ట్రిబ్యునల్ ముందు విచారణకు వచ్చింది. స్పెషల్ ట్రిబ్యునల్ 11 జూలై 2021న ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ తెలంగాణ హైకోర్టులో W.P. No.18633 of 2021 మరియు సంబంధిత W.P. No.21210 of 2021 దాఖలయ్యాయి. ఈ రెండు పిటిషన్లను హైకోర్టు అనుసంధానంగా విచారించింది. అదేవిధంగా, ఈ వివాదానికి సంబంధించిన పూర్వ న్యాయపరమైన పరిణామాల్లో ఓ.ఎ. చీశీ.6840 శీట 2021 కూడా ప్రస్తావనకు వచ్చింది. ప్రజలకు అందుబాటులో ఉన్న సమాచార ప్రకారం, ఈ విస్తృత భూ వివాదాన్ని సర్వే నంబర్లు 34, 35 మరియు 119లోని సుమారు 6.24 ఎకరాల భూమి, అలాగే చారిత్రకంగా ఈ ప్రాంతంలో ఉన్న లక్ష్మీ టాకీస్, భాస్కర్ టాకీస్/భాస్కర్ థియేటర్ ప్రాంతంతో అనుసంధానిస్తూ వాదనలు ఉన్నాయి. అయితే ఈ మొత్తం భూమి మరియు థియేటర్ స్థలాల మధ్య ఖచ్చితమైన సంబంధాన్ని అసలు వక్ఫ్ గెజిట్, రెవెన్యూ రికార్డులు మరియు పూర్తి కోర్టు రికార్డుల ఆధారంగా నిర్ధారించాల్సి ఉంది. "ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా పోరాటం ఆపను" --- అహ్మద్ కలీమ్

మాట్లాడుతూ అహ్మద్ కలీమ్ మాట్లాడుతూ, "గత పది సంవత్సరాలకు పైగా ఈ వక్ఫ్ భూముల పరిరక్షణ కోసం నేను పోరాడుతున్నాను. ఈ పోరాటంలో ఎన్నో ఇబ్బందులు ఎదురయ్యాయి. వివిధ వర్గాల నుంచి ఒత్తిళ్లు, బెదిరింపులు వచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. అయినప్పటికీ నేను ఎప్పుడూ వెనక్కి తగ్గలేదు.""వక్ఫ్ భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నించే వారిపై నా న్యాయపరమైన, ప్రజాస్వామ్య పోరాటం కొనసాగుతూనే ఉంటుంది. ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా ఈ పోరాటాన్ని విరమించేది లేదు. నాకు న్యాయవ్యవస్థపై పూర్తి నమ్మకం ఉంది. చివరకు నిజం, న్యాయం గెలుస్తాయని విశ్వసిస్తున్నాను." వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ ఈ అంశంపై సానుకూలంగా స్పందించి, వెంటనే బోర్డు లీగల్ కౌన్సెల్ ఫర్హాన్ ఆజమ్ ఖాన్‌తో మాట్లాడటం అభినందనీయమని అహ్మద్ కలీమ్ అన్నారు. "ఈ కేసు ప్రాధాన్యతను గుర్తించి న్యాయపరమైన ప్రక్రియను వేగవంతం చేయాలని ఛైర్మన్ సూచించడం సానుకూల పరిణామం. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు అవసరమైన చర్యలు చట్టపరంగా వేగంగా ముందుకు సాగుతాయని ఆశిస్తున్నాను." వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ తన వ్యక్తిగత ప్రయోజనం కోసం చేస్తున్న పోరాటం కాదని, చట్టబద్ధమైన వక్ఫ్ ఆస్తులను రక్షించడం, రికార్డుల ఆధారంగా వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడం కోసమే తన ప్రయత్నమని అహ్మద్ కలీమ్ స్పష్టం చేశారు. ఈ అంశంపై ఇకముందు కూడా సంబంధిత అధికారులు, వక్ఫ్ బోర్డు మరియు న్యాయస్థానాల ముందు చట్టబద్ధమైన, ప్రజాస్వామ్య పద్ధతుల్లో తన పోరాటాన్ని కొనసాగిస్తానని ఆయన తెలిపారు.

# జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలి

- **కార్మికులకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి అమలు చేయాలి**
- **నకిరేకల్ సభలో మేనిఫెస్టో హామీలు అమలు చేస్తామని ప్రకటించాలి**
- **సిఐటియు జిల్లా ఆఫీస్ బేరర్స్**




**నల్లగొండ-సెప్టెంబర్ 4 (సత్య నిష్ఠ )**

నల్లగొండ జిల్లాకు వస్తున్న ముఖ్యమంత్రి ఉద్యోగ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలుపరుస్తామని నకిరేకల్ సభలో ప్రకటించాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తుమ్మల వీరారెడ్డి, ఎండి సలీం కోరారు. శుక్రవారం సిఐటి యు జిల్లా కార్యాలయంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించి జిల్లాలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి మరియు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో కార్మికులకు ప్రకటించిన హామీల అమలుకు నకిరేకల్ బహిరంగ సభలో ముఖ్యమంత్రి కార్యాచ రణ సిద్ధం చేస్తున్నామని ప్రకటించాలని డిమాండ్ చేశారు ఉద్యోగ కార్మిక సంఘా ల ప్రధాన డిమాండ్ సిపిఎస్ ను రద్దుచేసి ఓ పి ఎస్ ను కొనసాగించాలని అందుకో సం కేంద్రంపై పోరాడుతామని ముఖ్యమ ంత్రి ప్రకటించాలని డిమాండ్ చేశారు నల్గొండ జిల్లా లో వేలాదిమంది కార్మికుల వేతనాల నుండి ఈఎస్ఐ ప్రీమియం కటింగ్ చేస్తున్నప్పటికీ వైద్యం పొందలేని స్థితిలో ఉన్నారని జిల్లా కేంద్రంలో ఈఎస్ ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని డిమాం డ్ చేశారు అసంఘటిత రంగంలో పనిచే స్తున్న హమాలీ కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద బీమా పెన్షన్ సౌకర్యం కల్పిస్తూ హమాలీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఇండ్లు లేని హమాలీలకు హమాలీ కాలనీలు నిర్మిస్తా మని మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రకారం ఇండస్థలాల కోసం స్థలం సేకరించి 120 గజాల స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా అంగన్వాడి,ఆశ కార్యకర్తలకు 18 వేల రూపాయల ఫిక్స్ వేతనం ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. యాదాద్రి పవర్ ప్లాంట్ ప్రైవేటీకరణ కోసం పిలిచిన టెండర్లను ఉపసంహరించుకుంటున్నట్లు నకిరేకల్ సభలో ప్రకటించాలని డిమాండ్ చేశారు. వివో ఏ, మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల వేతనం ఇస్తామని హామీని అమ లు చేస్తున్నట్లు ప్రకటించాలని కోరారు. ఆర్టీసీ ఎలక్ట్రిసిటీ శాఖలలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యోగ భద్రత కోసం చేపట్టిన సమ్మె సందర్భంలో ప్రభుత్వం అంగీకరించిన ఒప్పందాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులందరికీ ప్రతినెల 1వ తేదీనే వేతనాలు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మికులకు కాంట్రాక్టు విధానం రద్దుచేసి పర్మినెంట్ చేయాలని ఆలోపు కనీస వేత నం 26,000 అమలు చేయాలని డిమాం డ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్స్, కాంట్రాక్ట్ ఉద్యోగ కార్మికుల పిఆర్సి, పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించు కున్న 29 చట్టాలను రద్దుచేసి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రాష్ట్రంలో అమలు చేయలేమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని, రూల్స్ రూపొందించడం ఆపా లని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిఐటియు రాష్ జిల్లా ఉపాధ్యక్షులు చిన పాక లక్ష్మీనారాయణ, డబ్బికార్ మల్లేష్, లకపాక రాజు, దండెంపల్లి సత్తయ్య, అవుతా సైదులు, చింతపల్లి బయన్న సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య, ఏర్పుల యాదయ్య, పెంజర్ల సైదులు, అవుట రవీందర్,ధీరావత్ రవి నాయక్, షేక్ బషీర్ తదితరులు పాల్గొన్నారు.